నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 3 మే 2023



మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ -మహమ్మదాబాద్

ఎలక్ట్రికల్ సర్కులపై ప్యాకింగ్ సంబంధించిన వివరాలు లేకపోవడంపై అమ్మడం నేరమని ఎలక్ట్రికల్ షాపులపై హార్డ్వేర్ షాపులపై కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రామ్మోహన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గేటు దగ్గరలో ఉన్న ఎలక్ట్రికల్ షాపులలో తనిఖీలు చేయగా ప్యాకింగ్ వివరాలు ధరలు, తయారైన తేదీలు, ఎక్స్పైర్ డేట్ వివరాలు లేకపోవడంతో గణేష్ హార్డ్వేర్,బాలాజీ హార్డ్వేర్ షాపుల పనులకు నోటీసులు అందించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.నకిలీ వస్తువులు అమ్మి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అధికారి ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.



వరిగింది...గింజ రాలింది

- వరి కోతలకు ముందే కురిసిన వర్షం
- అకాల వర్షాలకు అతలాకుతలం
- లక్ష ఎకరాలలో దెబ్బతిన్న పంటలు
- మిర్చి,పుచ్చ మామిడికి భారీ నష్టం
- ఆందోళనలో అన్నదాతలు



మరో వారం రోజుల్లో వరి కోతలు మొదలు పెట్టాల్సి ఉండగా అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. చేతికొచ్చే దశలో పంట నేలపాలౌతున్నది.ముఖ్యంగ వరి,మిర్చి, మామిడి పుచ్చకాయల పంటలపై తీవ్ర ప్రభావం పడింది. అనేక చోట్ల వరి పంటలను వదలి పెట్టారు. ఉమ్మడి జిల్లాలో వివిధ రకాల పంటలు లక్ష ఎకరాలలో దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. యాసంగి పంటలపై పకృతి ప్రభావంతో నష్టాల పాలైనా రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కొరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలు రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వర్షంతో ఈదురు గాలులు వచ్చి వరి పంటను నేలమట్టం చేశాయి. భారీ వర్షాలకు వడ్లు రాలిపోయాయి.తెలకపల్లి మండలం నడి గడ్డ గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి,లక్ష్మయ్య, జంగయ్యలకు చెందిన వరి పంట పూర్తిగా నెలకొరి గింది.పంటలో 75 శాతం వడ్లు రాలాయి. ఎండబెట్ల గ్రామానికి చెందిన రాములు రెండు ఎకరాలలో వరిసాగు చేశారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నది.ముఖ్యంగా కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, వీపనగండ్ల మండలాల పరిధిలో సాగు చేసిన మామిడి పూర్తిగా నేలమట్టమైంది. దీంతో కౌలు రైతులు అప్పుల పాలయ్యే అవకాశాలున్నాయి.తాళ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య, రాములుకు చెందిన మిర్చి పంట పూర్తిగా ధ్వంసమైయింది.వివిధ రకాల పంటలు ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా దెబ్బతిన్నదని తెలుస్తోంది. గద్వాలలో 25 వేలు, నాగర్‌కర్నూల్‌లో 25 వేలు మహబూబ్‌నగర్‌లో 15 వేలు వనపర్తిలో 20 వేలు నారాయణపేటలో 15 వేల ఎకరాలు దెబ్బతిన్నది. అధికారులు మాత్రం ఆస్థాయిలో నష్టం జరగలేదని చెబుతున్నా.. రైతు సంఘాల లెక్కల ప్రకారం ఇంకా అధికంగానే ఉండోచ్చని తెలుస్తోంది.ముఖ్యంగా జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా, కల్వకుర్తి లిఫ్టుల పరిధిలో అధికంగా నష్టం జరిగింది.



తీరని నష్టం

ఉమ్మడి జిల్లాలో జరిగిన నష్టం ఎవ్వరూ పూడ్చలేదని చెప్పవచ్చు. ముఖ్యంగా పుచ్చకాయలు మురిగిపోయాయి. పుచ్చ కాయలకు వేసవిలో బాగా కొనుగోలు చేస్తారు. అయితే అకాల వర్షం వల్ల కాయలు కొన్ని పగిలిపోగా మరికొన్ని మురిగిపోయాయి. జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన మరోపంట మిర్చి. అధిక వర్షాలకు పండుగ మారిన మిర్చి నేల రాలింది. మంచి దిగుబడి వస్తే..అప్పులు తీరుతాయని ఆశించిన రైతులకు అధిక వర్షాలు నిరాశ మిగిల్చాయి. బిజనపల్లి, తెలకపల్లి, తాడూరు మండలాల పరిధిలో అధికంగా నష్టం వాటిల్లిందని రైతుతుల తెలిపారు. మామిడి సైతం పూర్తిగా దెబ్బతిన్నది. ముఖ్యంగా మామిడి సాగులో అధికంగా కౌలు రైతులే ఉన్నారు. వీరిని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు కొరారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నాగర్‌కర్నూల్‌లో జిల్లాలో 25 వేల ఎకరాలకు పైగా నష్టం జరిగింది. మిర్చి, వరి, మామిడి, పుచ్చకాయలు సాగు చేసిన రైతులు అధికంగా నష్టపోయారు.వరి భారీ వర్షాలకు నేలరాలింది. వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి నష్టం ఏస్థాయిలో ఉందో పరిశీలించాలి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

శ్రీనివాసులు
రైతు సంఘం జిల్లా కార్యదర్శి,నాగర్‌కర్నూల్

ముదిరాజులకు సర్టిఫికెట్లను పంపిణీ

నవతెలంగాణ బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని ఈరన్నపల్లి ముదిరాజులకు సొసైటీ సర్టిఫికెట్లను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం జడ్చర్ల క్యాంపు కార్యాలయావరణలో ముదిరాజులకు సొసైటీ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉ డిత్యాల సొసైటీకి ఉండేదని ప్రస్తుతం పంచాయతీ వ్యవస్థ సపరేట్ కావడంతో ఆ గ్రామస్తులు సొసైటీ ద్వారా అంగీకారం పొంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ తోపాటు గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయ ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని గత ఐదు రోజుల నుండి మంగళవారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు/ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు బాలానగర్ మండల్ ఆఫీస్ నుంచి ర్యాలీగ వర్షంలో తడుస్తూ 44 చౌరస్తా వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత . బి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జూనియర్ పంచాయితీ/ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం త్వరగ నిర్ణయం తీసుకొనుటకు వినితీ పత్రం ఇచ్చారు.సమ్మె కి బాలానగర్ మండలానికి చెందిన సీనియర్ పంచాయితీ కార్యదర్శులు సంఘీభావం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారికి జూనియర్ పంచాయితీ/ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ట్రాక్టర్ల ఎమ్మెల్యే ప్రారంభం



నవ తెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీ పట్టణంలో చెత్త సేకరణకు దాదాపు 50 లక్షల రూపాయలతో నూతనంగా కనుగోలు చేసిన చెత్త ట్రాక్టర్లను ఆటోలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపాల్ సిబ్బందికి యూనిఫాం లను అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొరిపల్లి లక్ష్మి కమిషనర్ మహమూద్ షేక్ , మున్సిపాల్ కౌన్సిలర్స్, మున్సిపాల్ అధికారులు, సీనియర్ నాయకులు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి తాళిబొట్టు అందజేత



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన ఆకలి గోవర్ధన్ కోడల వివాహం బుధవారం జరగనుంది. బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు గుడిసెల యాదయ్య మంగళవారం వారి వివాహానికి పుస్తె, మెట్టెలు,ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో చక్రం ,బిజ్జా శివ ,వార్డు సభ్యులు దాసరి చిన్న ,కార్మిక సంఘం అధ్యక్షులు యాదయ్య ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

నవ తెలంగాణ- మిడ్జిల్

నిరుపేద ఆడబిడ్డలకు పెద్ద మేనమామ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ గీత రెడ్డి తో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల గిర్దవర రామాంజనేయులు, ప్రతాప్ రెడ్డి,ఎంపీటీసీ యశోద పాండు యాదవ్,నాయకులు భద్రయ్య,వార్డు మెంబర్ గోపాల్ ముదిరాజ్, జగన్ గౌడ్, గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముకురాలలో ఘనంగా మేడే ఉత్సవాలు



నవ తెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని ముకురాల గ్రామంలో సోమవారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు జెండాను ఆవిష్కరించారు. పంతం ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో పోరాటాలకు కార్మికులు కర్షకులు సిద్ధం కావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సిద్దయ్య పరమేష్, మోగులాల్,వెంకటయ్య, ఎల్లయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాం పరిశీలన



నవ తెలంగాణ ధన్వాడ

నారాయణపేట జిల్లాలో అకాల వర్షానికి పంట నష్ట పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం హామీలకు పరిమితం చేయకుండా పరిహారం అందించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధన్వాడ మండలంలో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మరింత నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నాదని ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆందోళన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని గిట్టు బాటు ధరకు కొనుగోలు చేసి ఒక్కో రైతుకు 50వేల పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ది ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,గిట్టు బాటు ధర 2060 కి కొని 5వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కు కావడంవల్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతులను దళారులు దోచుకునే కుట్రకు తెరలేందనీ విమర్శించారు.ఇకనైనా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ వీపనగండ్ల

మండలంలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని, పంట పొలాల్లో వరి గింజలు నెలరాలడం మామిడి తోటలో మామిడికాయలు నెలరాలిపోయాయని గోవర్ధనగిరి గ్రామంలో బొలెమోని, ధర్గేష్ అన్న ఎక్కారి పొలంలో వరి పంట నీళ్లలో మునిగిపోయని తెలిపారు. ఆర్థాలాల కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. సుమారు 80000 నష్టం వాటిల్లినట్టు రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ గ్రామాల్లో నష్టపోయిన రైతులు వివరాలను సేకరించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మే డే దీక్ష శిబిరం ప్రారంభం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మున్సిపల్ కార్యాలయం ముందు మేడే వారోత్సవాల శిబిరాన్ని హమాలిస్ యూనియన్ జిల్లా నాయకులు గోనెల ఆంజనేయులు సి డబ్ల్యూ నాయకులు ఎస్కే దావీద్ మంగళవారంప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ పదవులు 86 అమెరికా దేశం చికాగో నగరం హే మార్కెట్ కార్మిక వర్గంపై పాలకవర్గం జరిపిన కాల్పుల్లో ఐదుగురు మరణించారని, ఆ పోరాట ఎనిమిది గంటల పనిని సాధిం చిందన్నారు. ప్రపంచం మొత్తం ఎనిమిది గంటల పని అమల్లోకి వచ్చిందని అమరుల పోరాట త్యాగంతో అనేక దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు ఎత్తిన లేచాయన్నారు. నేటి ప్రభుత్వాలు ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచడం కార్మిక హక్కులను కాలరాయడం. కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ పెట్టుబడులే సంపద సృష్టికర్తలని ఆరోపించారు. మాట్లాడుతుందని సంపదకు సృష్టికర్తలు కార్మికులేనని సిఐటీయూ జిల్లా కార్యదర్శి తెలిపారు. చికాగో అమరుల పోరాట స్ఫూర్తిని కార్మికుల్లో తెలపడానికి వారోత్సవాల పేరుతో పెద్ద ఎత్తున మున్సిపల్ ముందు ఆటపాట మాట ప్రత్యామ్నాయ భావజాలం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకుడు జి రాజ్ కుమార్ ,బజార్ హమాలి యూనియన్ గోకరి నరసింహులు, వెంకటేశు, ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు నందు మొగిలి,సిడబ్ల్యూసి హమాలీ యూనియన్ నాయకులు కృష్ణ, టైల్స్ గ్రానైట్ అసోసియేషన్ జిల్లా నాయకులు శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమక్షమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్ : రైతుల కోసమే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి లో ఐకెపి ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు శుద్ధి చేసిన ధాన్యాన్ని నేరుగా వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. వారి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు ఇబ్బందులు కలిగించిన అధిక తూకం గురించి డిమాండ్ చేసిన నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు,ఏపిఎం సునీత, పిఏసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచ్ శమంతకమణి బాలవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,గండిడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, సర్పంచులు కిరణ్ కుమార్ రెడ్డి, రఘు యాదవ్,గొపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ :మండల కేంద్రంలోఆదేవిధంగావెన్నచెడ్ గ్రామంలోమంగళవారం పిఏసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు దళారుల చేతిలో మోసపోకుండా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించామని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.కార్యక్రమంలోజడ్పీటీసీ సభ్యులు మాచారం శ్రీనివాస్ రెడ్డి,వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎమ్మార్వో జ్యోతి,మాజీ గ్రంథాల చైర్మన్ గోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడుపెంట్యా నాయక్,స్థానిక సర్పంచ్ చంద్రకళ నరేష్,పాల్గొన్నారు

మిడ్జిల్ : రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని గ్రామాలలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలోని బైరంపల్లి, కంచనపల్లి, వల్లపు రావు పల్లి, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు మల్లమ్మ బీరయ్య అత్తర్ బేగం, ఏపీఎం సుదర్శన్ తో, కలిసి ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని రైతు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ద్వారా చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు మాజీ ఎంపిటిసిలు బి.ఆర్.ఎస్ నాయకులు, కొత్తపల్లి ఎంపీటీసీ శంకరయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్ గుప్తా, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నవీన్ చారి, శేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రఫీ ,శేఖర్ ,జంగయ్య ,మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ ,చెన్నయ్య ఐకెపి ప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.





7న చలో హైదరాబాద్



నవతెలంగాణ -హన్వాడ

తెలంగాణ భరోసా బహుజన సమాజ్ పార్టీ వాల్ పోస్టర్‌ను మంగళవారం బీఎస్పీ పార్టీ మండల కార్యదర్శి కుర్మయ్య కొనగట్టుపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు మేధావులు అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, వంశి, వెంకటేష్, పలువురు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయం నుంచి హన్వాడ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి కాలినడకన వచ్చి పూలమాలలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయుటకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వంశీకృష్ణ రాఘవేందర్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

మిడ్జిల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రభుత్వానికి మీరైనా కనువిప్పి కలిగే విధంగా కృషి చేయాలని పంచాయతీల కార్యదర్శి మండల అధ్యక్షులు ఇమ్రాన్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోజూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె లో భాగంగా మండల కేంద్రంలో 5వ రోజు ర్యాలీ గా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సమ్మె కి ఎంపీడీఓ సాయి లక్ష్మి,ఎంపిఓ అనురాధ మరియు సీనియర్ పంచాయితి కార్యదర్శులు శ్రీనివాస్, ప్రశాంత్, సాయన్న, రమేష్, విజయలక్ష్మి,రాజశ్రీ,కంప్యూటర్ ఆపరేటర్లు సురేందర్,మధు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల కార్యదర్శులు వెంకటేష్,మధు కుమార్, సుదర్శన్,లాలూ,నరేష్,అర్షద్ ,ఖలీల్ జ్యోతి ,ప్రీతి ,శ్రీవాణి శైలజ, కృష్ణవేణి,విజయ,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకుడు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జూనియర్ పంచాయితీ సెక్రటరీలు చేస్తున్న సమ్మెకి ధర్మ సమాజ్ పార్టీ సంఘీభావం తెలిపారు. న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం అమలు చేయాలని డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు సాయి మహారాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ మహారాజ్ ,జిల్ల ఉపాధ్యక్షులు సురేష్ మహారాజ్, మరియూ జిల్లా నాయకులు శివ ప్రసాద్,శశి వివిధ మండలాల అధ్యక్షులు రవి,రాజు,భీమ్రావు, కవిరం, రాము,చంద్ర శేఖర్,రమేష్, భాస్కర్,గణేష్ డిఎస్పి నాయకులు పాల్గొన్నారు.



మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఆదోని

M.O.P.No.1/2023

Tambali Gangadhar. ...Petitioner

V/s

T.Akhila. ...Respondent

To

Respondent

T.Akhila D/o T.Nagesh, Major,
House Wife, R/o Manndoddi Village,
Rajoli Mandla, Jogulamba Gadwal Dist,
Telangana State.

రెస్పాండెంట్‌కు పిటిషన్ నోటీసులు

పై నెంబరు గల పిటిషన్ ను పిటిషనరు, రెస్పాండెంట్ అయిన మీపైన మీ ఇద్దరి యొక్క వివాహము తేది 19-05-2019ను రద్దు పరుచమని పైనెంబరు గల పిటిషను పైతెలిపిన కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తము పై తెల్పిన కోర్టులో తేది: 12-05-2023వ ఉదయం గం॥ 10.30లకు నీవు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెల్పుకొనవలయును. లేనియెడల నీపరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-05-2023

Smt.S.Bala Triveni,
Advocate,
Adoni,
Kurnool District.



అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి

భూ సేకరణ ఇతర అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐడీఓసీలో భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు భూసేకరణ పనులు పూర్తి చేయాలన్నారు అలాగే పానగల్ గణపురం మండలాలలోని కాలువల గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలువల పరిస్థితి నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు. ఇంకా రేవల్లిలో పునరావాస కేంద్ర ఇళ్ల స్థలాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ పద్మావతి, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సత్య శీలారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏలు నిరసన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 16 రోజులకు చేరుకుంది. వర్షాన్ని కూడా లెక్కచేయకుండానిరవధిక సమ్మె 16 వ రోజు లో భాగంగా వీవోఏలు అందరు గొడుగు పట్టుకొని నిరసన చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు గండు వెంకటయ్య, జగన్,అరిఫా,నజియా,రజనీ, శివలీల, తిరుపతమ్మ, మహేశ్వరి, సురేఖ, సువర్ణ, నవనీత, వెంకటయ్య,రమేష్,గోపాల్,ప్రవీణ్, రాజు తది తరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఎర్రజెండా : సిపిఐ

నవతెలంగాణ- వనపర్తి



ప్రపంచ కార్మికులకు అండ ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజనగరం కృష్ణయ్య అన్నారు.మంగళవారం వనపర్తి మండలం రాజనగరంలో మేడే వారోత్సవాల సందర్భంగా ఆయన ఎర్రజెండాను ఎగరేసి మాట్లాడారు. కార్మికులకు కష్టం వస్తే పోరాడేది ఎర్రజెండా మాత్రమే ఉన్నారు. కార్మికులకు వేతనం ఉద్యోగ భద్రత సంక్షేమ పథకాలు ఎర్రజెండా పోరాటం వల్లనే వచ్చాయన్నారు. పేదలకు కూలీలకు కష్టమొస్తే కనిపించేది ఎర్రజెండా మాత్రమే ఉన్నారు. కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేసిందన్నారు. చికాగోలో పని గంటల తగ్గింపు కోసం ప్రాణాలు విడిచిన అమరవీరుల సాక్షిగా పని దినం ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు పెంచితే కార్మికులు సహించబోరన్నారు. సంపన్నుల కోసమే బిజెపి పని చేస్తుందన్నారు.అధికారం నుంచి సాగనంపితేనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఐక్యంగా ఎర్రజెండా నీడలో పోరాడాల న్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షుడు జే రమేష్ చిలుక కృష్ణయ్య బలరాం నాగిరెడ్డి డి రాములు, ఆర్ రాములు, బాల్‌రెడ్డి , ఆర్ కృష్ణయ్య, బండి నారాయణ, బాలచంద్రయ్య, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అకాల వర్షాలతో రైతులకు నష్టం



నవతెలంగాణ- వీపనగండ్ల

అకాల వర్షాలతో మండలంలోని గ్రామాలలో వరి ధాన్యం కొత్తకొచ్చే వరి సెల్లు వడ్లు రాలిపోవడం, మామిడి రైతులకు మామిడికాయలు నేలరాలడం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిపోవడం జరిగిందని ఆ గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం సబ్సిడీ కవర్లు ఇవ్వకపోవడంతో రైతుల దగ్గర ఉన్న కవర్లు కూడా సరిపోకపోవడంతో, గ్రామాలలో మ్యాచరు వచ్చిన ఒడ్లు కొనుగోలుకు చేయకపోవడం హమాలీల కొరత ఉండడంతో నష్టపోవడం జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు ప్రభుత్వం ధాన్యాన్ని చేయాలని రైతుల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

సీఎం సహాయనిది చెక్కులందజేత



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 150 మంది లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం అందజేశారు. సీఎం సహాయ నిధి వల్ల ఎంతో మంది పేదలకు మేలు జరుగుతోందని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.31.82 లక్షల విలువైన చెక్కులను ఈరోజు అ వద్ద ందజేసినట్టు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ రిజర్వేషన్ చేయాలి

నవతెలంగాణ - పానగల్



జూనియర్ పంచా యతీ కార్య దర్శులు గత ఐదు రోజుల నుండి వివిధ రూపంలో న్యాయ మైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం రోజు తెలంగాణ సర్పంచుల సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్పంచులు సమ్మె సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ ఓపిఎస్ వెంటనే జిపిఎస్ లుగా అమ్ములు చేయాలని కన్వర్ట్ చేసి వెంటనే రెగ్యులరేషన్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఐదు రోజులు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి గాని జిల్లామంత్రి నిరంజన్ రెడ్డి గారు సందర్శించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం పానగల్ మండల కార్యదర్శి వెంకట యాదవ్ సంఘం ఉపాధ్యక్షులు నాగేశ్వర్ నాయుడు సర్పంచుల సంఘం జిల్లా నాయకురాలు వంక రాణి, చిన్నమ్మ, అనూష, రంగనాయక్ తెల్లరాళ్లపల్లి రేణుకమ్మ, రాళ్లపల్లి తండా గ్రామ సర్పంచ్ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఐకెపి మరియు ప్రాథమిక సహకార కేంద్రాల వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక తహసిల్దార్ ఎస్ సింధుజ పరిశీలించారు. ఈ సందర్భంగా వారిని ధాన్యాన్ని పరిశీలించారు రైతులు ముందు జాగ్రత్తగా కవర్లు కలిపినందుకు పెద్దగా నష్టం కలగలేదని అక్కడక్కడ క్రింది భాగంలో మాత్రం తడిసినట్లు పేర్కొన్నారు ,అదేవిధంగా అక్కడక్కడ స్తంభాలు ,చెట్లు విరిగిపోయినట్లు పేర్కొన్నారు. వారి పంట కొన్ని ప్రదేశాలలో నేలకొరిగినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ,ఐకెపి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు అపార నష్టం

నవ తెలంగాణ -కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు అపార నష్టం వాటిల్లిందని వనపర్తి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం కొత్తకోట మండలం మిరాసిపల్లి గ్రామంలో కురుస్తున్న అకాల వర్షాలకు నీట మునిగిపోయిన వరికుప్పలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ ఫోర్ లీడర్ భరత్ భూషణ్,మీరాశ పల్లి ఎంపీటీసీ శైలజ, పిఎసిఎస్ డైరెక్టర్ నీలవర్ధన్, ఇందిరమ్మ, మండల ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మండల దళిత మోర్చా అధ్యక్షులు మొగులయ్య, శేఖర్ రెడ్డి, గ్రామ రైతులు కేశవరెడ్డి,బాబు సాగర్, రాజు నాయక్, వెంకటయ్య అంజి నాయక్,గట్టు, కురుమయ్య, గట్ల రామచంద్రయ్య,పుట్ట రాములు, శ్రీను, జంపన్నగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాల అమలుతో దళితుల అభివృద్ధి : మంత్రి



నవతెలంగాణ- వనపర్తి

దళిత చట్టాలను పకడ్బందీగా అమలు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఓసిలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నాగర్ కర్నూల్ ఎంపీ రాములు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఎస్పీ రక్షిత కె మూర్తి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళిత చట్టాలను కఠినంగా అమలు చేసి వారికి సంక్రమించాల్సిన ప్రతి హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివిఎంసి సభ్యులు అధికారులు దళితవాడలను సందర్శించాలన్నారు.ఎంపీ రాములు మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక పి.పి ఉండాలని ప్రభుత్వంకు లేఖ రాయాలని కోరారు. కుల వివక్ష లేకుండా ప్రతి గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో దళితుల అభివృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. గ్రామాలలో కమిటీ సభ్యులు, అధికారులందరూ పర్యటించి కుల వివక్ష నిర్మూలించే చర్యలు తీసుకోవాలన్నారు. దళితులకు రావాల్సిన నష్టపరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో దళిత అభివృద్ధి పథకాలు కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి గ్రామాలలో అంటరానితనం నిర్మూలన, తదితర అంశాలపై ప్రజలతో అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్పీ రక్షితకే మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమానమని భావనతో ప్రజలు జీవించాలని అన్నారు దళిత చట్టాలను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ డిఎస్పి ఆనంద రెడ్డి ఆర్. డి. ఓ. పద్మావతి,కమిటీ సభ్యులు,గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, మీషేక్, మధుకర్,నారాయణ నాయక్, విజయ్ లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి,అధికారి నుషిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

చదువుతోపాటు క్రీడలలో రాణించి జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేసవి క్రీడల శిక్షణ శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు క్రీడా సామాగ్రిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు క్రీడలలో రాణించాలని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను వెలికి తీసేందుకుగాను వేసవిలో శిక్షణ శిబిరాలు నిర్వహించి చదువుతోపాటు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకున్నదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి యస్. ఏ. రెహమాన్, సుధీర్ రెడ్డి, పి. ఈ. టి. లు కోచ్సి అసోసియేషన్ ప్రెసిడెంట్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు



నవతెలంగాణ- వనపర్తి

కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించడమే కార్మిక వర్గం ముందున్న ప్రధాన కర్తవ్యమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రెండో రోజు మేడే వారోత్సవాలు సందర్భంగా పాట - మాట కార్యక్రమాన్ని చేపట్టారు. పాటల పోటీ, ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మేడే సిఐటియు ఆధ్వర్యంలో వారం రోజులు ఘనంగా నిర్వహిస్తున్నందుకు వనపర్తి జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. మున్సిపల్ పట్టణాల్లో సిఐటియు, గ్రామీణ మండలాల్లో సిఐటియు- వ్యవసాయ కార్మిక సంఘం- రైతు సంఘాల ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. మే డే స్ఫూర్తి తీసుకోవాలని కార్మికులు కార్మిక వర్గ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవాలని పెట్టుబడిదారీ సమాజం ఉన్నంతవరకు కార్మికులకు సమస్యలు తప్పవని కార్మికులు రాజకీయాలను అర్థం చేసుకోవాలన్నారు.భారత దేశంలో మనువాద పార్టీ బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందని అందువల్ల కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని రైతు వ్యతిరేక 3 నూతన వ్యవసాయ చట్టాలు తెచ్చిందని రైతులు 14 నెలలు పోరాడి 700 మంది ప్రాణాలర్పించి చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గానికి అనుకూలమైన ప్రభుత్వం కేరళ సిపిఎం ప్రభుత్వమని కేరళలో ఉపాధి హామీని మున్సిపల్ పట్టణాలకు విస్తరించిందని, గ్రామాలలో ఉపాధి కూలీలకు 700/- రూపాయలు కనీస కూలీ అందజేస్తుందని,4 లక్షల పేదలకు పెన్షన్ ఇస్తుందన్నారు. అలాంటి రాజకీయాలను అర్థం చేసుకొని కార్మిక వర్గం మెలగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ప్రసంగిస్తూ ఐకెపి వివో ఏలు 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారని వారు 390 0 /-రూ.ల జీతంతో వెట్టిచాకిరి చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించేసి వివో ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ దేశంలో సోషలిజం సాధించినప్పుడే మన సీఐటీయూ లక్ష్యం నెరవేరుతుందని ఇప్పటికీ చైనా, క్యూబా ,వియత్నం, ఉత్తర కొరియా, లావోస్ దేశాలలో కార్మిక వర్గ రాజ్యం అమలవుతుందని లాటిన్ అమెరికా దేశాల్లో చిలి ,పేరు ,వెనిజులా, బ్రెజిల్, ఈక్విడర్ తదితర దేశాలలో వామపక్ష ప్రభుత్వాలు సరళీకరణ విధానాల కు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేస్తున్న ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలిచారని భారతీయులు అలాంటి భావజాలం వైపు పరుగులు తీయాలని కార్మిక వర్గం రాజకీయాలను అర్థం చేసుకొని బిజెపిని ఓడించడమే ప్రధాన కర్తవ్యం గా ముందుకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి .వెంకటయ్య, జిల్లా కార్యదర్శి ఈశ్వరమ్మ ,పాటలు పాడిన కళాకారులు కవిత, ఎం. కురుమయ్య, రాధా ,బాలేశ్వరమ్మ, శివలీల ,బాలరాజు ,కవిత ,ఎల్లయ్య, బాలస్వామి, రమేష్, ఏ .చంద్రశేఖర్, రాజు నాయక్, వరప్రసాద్, సత్యనారాయణ, అమృత రాజు తదితరులు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

నవతెలంగాణ- వనపర్తి



వరి కొనుగోలు కేంద్రాల్లో ఉంటూ అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. చిట్యాల పరిధిలోని రైతులకల్లాల దగ్గరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వెళ్లిన నాయకులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని, ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే రైతులు బ్యాంకుల్లో అప్పులతో కూరుకుపోయి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు చేసి చేతికి వచ్చిన పంట నేలపాలై ఇంకా అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఒక ఎకరా వరి పంటకు పెట్టుబడి కోతలతో కలుపుకొని మార్కెట్ కు వచ్చే వరకు సుమారు 40 వేల రూపాయలు అవుతుండగా పంట మాత్రం ఒక ఎకరానికి వరి దిగుబడి 15 కింటాల నుంచి 17 కింటాల వరకు మాత్రమే దిగుబడి రావడంతో చాలామంది రైతులు పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక చాలామంది రైతులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశార. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పంట నష్టపోయిన రైతులకు వరికి 20,000 వాణిజ్య పంటలకు ఎకరాకు 30,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న వెంకటయ్య నరసింహ శ్రీనివాసులు రాములు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

నవ తెలంగాణ- కొత్తకోట



భవన నిర్మాణ రంగ కార్మికులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి మరియు జిల్లా లేబర్ కార్యాలయం ఆధ్వర్యంలో కార్మికులకు మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ముందస్తుగా ఆరోగ్యపరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఓసి కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికుడు ఇట్టి పరీక్షలు చేయించుకునే వారికి రక్తపోటు చక్కర పరీక్ష , చెవి పరీక్ష , కంటి పరీక్ష , ఊపిరితిత్తుల పని తనం , మూత్ర పరీక్ష , గుండె పరీక్ష తోపాటు మిగతా పరీక్షలను వైద్యుల పర్యవేక్షణలో చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. బివోసి కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు జరిగినప్పుడు అభ్యర్థి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఒక లక్ష రూపాయలు తోపాటు దహన సంస్కారం లకు 30 వేల రూపాయలను ప్రభుత్వం ద్వారా అందజేయబడతాయని తెలిపారు. అదే మాదిరి కార్మికులకు ఇద్దరు సంతానం పుట్టిన సందర్భంలో కార్మికుని ఆడపిల్లలకు పెళ్లి చేసే సందర్భంలో , ఆడపిల్లల కాన్పు సందర్భంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసినప్పుడు 30వేల రూపాయలు అట్టి కార్మికునికి అంద జేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దశరథం , జిల్లా కోఆర్డినేటర్ పసునూరి నరేష్ , క్యాంపు కోఆర్డినేటర్ భాస్కర్, జిల్లా లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షులు కే వెంకటయ్య , కొత్తకోట పట్టణ అధ్యక్షులు దుప్పటి శీను, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, మాజీ అధ్యక్షులు చిన్న ఆశన్న , కార్మికులు ముంత వెంకటయ్య, రవి సాగర్, విజయ్ , వినోద్ కుమార్, చీర్ల రాజు, సురేందర్ , బాలకృష్ణ , ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

17 ఏండ్లు నిండిన వారు ఓటక్కును పొందండి

నవ తెలంగాణ- కొత్తకోట



17ఏండ్లు నిండిన వారు ఆధారాలతో ఆన్లైన్ లో ఓటక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని 18సంవత్సరాలు నిండిన వెంటనే దానంతట అదే ఓటును కల్పిస్తుందని తహశీల్దార్ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట, మదనాపురం మండలాలకు సంబంధించి ఓటర్ల జాబితా అప్డేషన్స్ పై మండల స్థాయిలో అఖిల పక్ష నాయకుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి 3 నెలల కు ఒకసారి ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని దానిలో కొత్తగా చేర్పులు, తొలగింపులు, సవరణలు కూడా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం తహశీల్దార్ నరేందర్, అఖిలపక్షం నాయకులు అజీజ్ అలీ, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రాములు, నారోత్తం రెడ్డి, జగదీష్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి కాలనీ జలమయం.

నవ ఆత్మకూరు- ఆత్మకూరు.,



పట్టణంలోని వాసవి కాలనీ సోమవారం రాత్రి వచ్చిన వర్షంతో కాలనీ మొత్తం నీటితో నిండిపోయింది. ఈ కాలనీ లోతట్టు ప్రాంతం కావడంతో రోడ్డు, ఇళ్లలోనికి నీరు చేరింది శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లోపలికి నీళ్ళు చేరడం జరిగింది .వీటి విషయంపై కాలనీవాసులు, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు పలు విమర్శలు చేశారు . ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జబ్బర్, బిసి సెల్ నాయకులు గాండ్ల రఘు, ఎస్సి సేల్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ కాలనీలో నీళ్ల పోయి వర్షంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ,కౌన్సిలర్లు మరియు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త గ్రామ పంచాయితీలో సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలి



వనపర్తి : తెలంగాణ రాష్ట్రం వచ్చాక కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశము ఆర్. దేవన్న అధ్యక్షతన వనపర్తి సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. వెంకట్ రాములు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం భారీగా నిధులను తగ్గించిందన్నారు. దీని మూలంగా ఉపాధి కూలీలకు గతంలో ఉన్న సౌకర్యాలని కోత పెట్టి కూలీలను కూలి దోపిడీ చేస్తుందన్నారు. సమ్మర్ అలవెన్సులు, పనిముట్ల అలవెన్సులు, మంచినీటి డబ్బులు, టెంట్లు, రవాణా చార్జీలు తగ్గించిందన్నారు. తిరిగి వీటిని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ల ధరలు,కరెంటు బిల్లులు, జిఎస్టి,మరియు ఇంటి నిర్మాణపు మెటీరియల్ రెండింతలు ధరలు పెంచడం మూలంగా కూలీలపై పెనుబారం పడ్డది అన్నారు. ఈజీఎస్ వ్యవసాయ కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలని, 17 సంవత్సరాల క్రితం ప్రతి జాబు కార్డు 100 రోజుల పని మాత్రమే కల్పించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కూలి పెంచాలని, పని దినాలు పెంచాలని, గత సౌకర్యాలని కల్పించాలని మే 16వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది కూలీలతో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలు వందలాది మంది కదిలి రావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రసాద్, భాస్కర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ల దగ్గర అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : చెక్ పోస్ట్ ల దగ్గర అప్రమ త్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీసు అధి కారులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలో మే 10వ తేదీన శాసనసభ ఎన్నికలు ఉన్నందున పేట జిల్లా కర్ణాటక బార్డర్లలో అదనంగా రెండు చెక్పో స్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. పేట మండల పరిధిలోని ఎక్లాస్ పూర్, కృష్ణ మండలం చేగుంట దగ్గర చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం ఆరు చెక్పోస్టులు ఉన్నాయని పటిష్ట బందబస్తు కోసం ఇతర జిల్లాల నుండి మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల నుండి 5 మంది ఎస్సైలు, 20 మంది ఏఎస్ఐలు, హెచ్సీ లు, పిసీ లు జిల్లాకు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. భద్రత పరంగా వచ్చిన పోలీసు అధికారులు వారికి భోజనం నీరు మొదలు అవసరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ వీపనగండ్ల

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అకాల వర్షాల వల్ల మండలంలో ఆ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నారని ఎవరు అధైర్య పడవద్దు అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కొనుగోలు అయ్యేవిధంగా రైతులు నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గడ్డల ఆంజనేయులు ఎత్తం వెంకటేష్, గంగయ్య యాదవ్ స్వామి యాదవ్ శివ యాదవ్ బాలస్వామి యాదవ్ ,ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

ఆధార్ అప్డేషన్ చేసుకోండి. తహసిల్దార్

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు లను అపడేషన్ చేసుకోవాలని, ముఖ్యంగా2010 ,నుండి 2018 మధ్య ఆధార్ పొందినవారు అప్డేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.ఇట్టి ఆధార్ కార్డు అప్డేషన్ కోసం ఆయా గ్రామాలలో ఉంటుందని వాటి వివరాలు తెలియజేశారు. ఈనెల 3 నుండి 4 వరకు ఆరేపల్లి గ్రామపంచాయతీలో ఉంటుందని ,6,న బాలకిస్తాపురం,08 దేవరపల్లి, 9న గుంటిపల్లి, 10 నుండి 12 వరకు జూ ప్రాథమిక పాఠశాల, 15న కతేపల్లి గ్రామపంచాయతీ, 16న మేడే పల్లి , 15 నుండి 19 వరకు మోట్లపల్లి ,20 నుండి 23 వరకు మూలమళ్ళ ప్రాథమిక పాఠశాల యందు, 24న పిన్నచెర్ల గ్రామపంచాయతీ నందు, 25న రేచింతల గ్రామం నందు ,26 నుండి 28 వరకు తిప్పడంపల్లి గ్రామపంచాయతీ నందు, 30న తూంపల్లి ,31న వీర రాఘవపురం గ్రామంలో ఆధార్ అప్డేషన్ కేంద్రం కార్యక్రమం ఉంటుంది కావున ప్రజల ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి ఆధారం కొరకు ఆత్మకూరు మండల శాశ్వత ఆధార్ కేంద్రం యజమాని బ్రహ్మయ్య వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
3
బుధవారం 3 మే 2023

కల్వకుర్తిలో కవి సమ్మేళనం

నవతెలంగాణ - కల్వకుర్తి

మే డే వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్లో మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో వివిధ గ్రామాలకు చెందిన కవులు పాల్గొని తమ కవితలను వినిపించారు. యాదగిరి ఆచార్య జ్ఞాపకార్థం ఈ కవి సమ్మేళనం స్మారక గ్రంథాలయ కమిటీ, పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు అల్వాల లక్ష్మణామూర్తి, రఘు రాములు గౌడ్, శ్రీనయ్య గౌడ్, నారాయణ గౌడ్, అబ్దుల్ గఫార్, కోట్ల గౌతమ్ సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.



మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

తిమ్మాజిపేట : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో లింగమయ్య (45)ఆరోగ్యం బాగాలేక మనస్థాపనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు గత కొన్నాళ్లుగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆస్పత్రికి చూయించుకున్నాడు. కానీ ఇంకా తనకు ఆరోగ్యం కుదుట పడటం లేదని ఆందోళన చెందిన లింగమయ్య మంగళవారం ఉదయం ఇంట్లో చెప్పకుండా వ్యవసాయ పొలానికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారికి విషయం చెప్పి వెళ్లే లోగా మృతి చెంది ఉన్నాడు. మృతుడికి కుమార్తె కుమారుడు భార్య లక్ష్మమ్మ ఉన్నారు. కాగా ఈ సంఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు

హక్కుల సాధన కోసం సంఘటితం కావాలి



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని అచ్చంపేట ఎల్ఐసీ లియాఫీ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అచ్చంపేట ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ లియాఫీ యూనియన్ నుంచి నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో ఏర్పాటు చేయనున్న ఆల్ ఇండియా లియాఫీ సమావేశంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సమావేశ అనంతరం ఆలిండియా కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. అచ్చంపేట నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ కు, అక్కడినుండి రైలు మార్గం ద్వారా ఢిల్లీకి చేరుకోనున్నట్లు వారు తెలిపారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్లు వెంకటస్వామి, పదర శ్రీనివాసులు, ధమ్మోజు స్వామికొండ, చెన్నంపల్లి శ్రీనివాసులు, రేసోజు సాయిబాబు, కొత్త ఉన్నారు.

అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ- తాడూరు

అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం విడాలి వెంటనే వరితోపాటు మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండలంలోని ఐతోల్ సెంటర్లో ఐకెపి వాళ్ళ ఇప్పటివరకు వడ్ల మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదన్నారు. సింగల్ విండో ద్వారా ఇప్పటివరకు వడ్లు మొక్కలు ప్రారంభం కాకపోవడంతో రైతులు వర్షాలు పడుతుంటే ఇబ్బందులు పడుతున్నారని దీని వెంటనే అధికారులు స్పందించి తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు ఎక్కడ ప్రారంభం కాలేదని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేవీపీఎస్ ఆధ్వర్యంలో గోవిందయ్య పల్లి గ్రామంలో రైతులు పండించిన వరి మొక్కజొన్న రాశులను పరిశీలించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆంజనేయులు వీరయ్య ఎల్లమ్మ కృష్ణయ్య రాములు చంద్రయ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి,

నవ తెలంగాణ కందనూలు

రాష్ట్ర అధినాయకుడు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కి రెప్రజెంటేషన్ ఇచ్చారు. కలెక్టరెట్ ముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్ మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని (పుస్తకాన్ని) ఉచితంగా పంపిణీ చేయాలి,ఆ గ్రంథంపై అవగాహన శిక్షణ కూడా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ మహారాజ్ ,జిల్లా డి.ఎస్.పి ఉపాధ్యక్షులు సురేష్ మహారాజ్, మరియూ మండలాల అధ్యక్షులు రవి,శశి, రాజు,బీమ్రావు,కవిరం,రాము,చంద్ర శేఖర్,రమేష్ డిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -తెలకపల్లి

మండల కేంద్రం లోని స్థానిక సిద్ధార్థ మోడల్ స్కూల్లో మంగళవారం శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాలపై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచి కృష్ణయ్య, ఎంపిటిసి రమేష్, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ ఎం యాదయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ సుల్తాన్, సిద్ధార్థ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్, శివప్రసాద్, లక్ష్మీపతి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం షీ టీం

నవతెలంగాణ కందనూలు

మెడికల్ కాలేజ్ నాగర్ కర్నూల్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ మెడికల్ విద్యార్థులకు ర్యాగింగ్ పై వేధింపులపై మరియు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ గౌస్, ఏడి డాక్టర్ రంజిత్ కుమార్ ,డాక్టర్ అరుణ్, ప్రకాష్, డాక్టర్ వాణి స్థానిక ఎస్సై విజయ్ కుమార్ , షీ టీం ఇంచార్జ్ విజయలక్ష్మి, మోయిన్ ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ బిజినేపల్లి

మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ నాయకులు అన్నారు. బిజినపల్లి మండలంలోని మంగనూరు గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పి. కృష్ణాజి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, మాజీ కార్యవర్గ సభ్యులు వేముల శీను, జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, మాజీ విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగంపేట శీను, బిసి సాధన సమితి జిల్లా అధ్యక్షులు మొగ్గ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ గొర్రెల యూనిట్లు

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని యాదవులకు రెండో విడత గొర్రెల యూనిట్లను అర్హులైన యాదవులందరికి గొర్రెల యూనిట్ అందిస్తుందని పశు వైద్యాధికారి డాక్టర్ మధు జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అధికారులు, నాయకులు, యాదవుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల చంద్రయ్య యాదవ్, యాదవులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి చికిత్స శిబిరం

కందనూలు : జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మే నెల 03-05-2023 బుధవారం 9 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440454284,8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

సపాయి కార్మికులను మోసగించిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ- తెలకపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ సఫాయన్నా సలాం అంటూ సఫాలీ కార్మికులను మభ్యపెడుతూ రాత్రింబవళ్లు వెట్టి చాకిరీ చేస్తున్న సఫాయి కార్మికులకు కొత్త సచివాలయం సాక్షిగా వేతనాలు పెరుగుతాయని ఎంతో ఆశించిన కార్మికులకు కేసీఆర్ నిర్ణయం పట్ల నిరాశే మిగిలిందని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి సఫాఈ కార్మికులను మోసగించారని సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలకపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో పట్టణాలలో స్వచ్ఛ తెలంగాణ పేరుమీద అవార్డుల పంట పండిందని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ కేటీఆర్ సఫాయి కార్మికుల శ్రమ ఫలితంగా ఈ అవార్డులు వచ్చిన అన్న సంగతి మర్చిపోయి తన పరిపాలన చూసి అవార్డులు వచ్చాయని గొప్పలు చెప్పుకోవడం హేయమైనదని అన్నారు. ఇప్పటికే మల్టీపర్పస్ విధానం కాంట్రాక్టు పద్ధతుల్లో సఫాయి కార్మికులతో రాత్రింబవళ్లు పని చేయిస్తూ శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సఫాయి కార్మికులు పెరుగుతున్న ధరలతో తమ తమ కుటుంబాలు కనీస అవసరాలు తీర్చుకోలేక నానా యాతన పడుతుంటే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్న వారి అభ్యర్థన అరణ్య రోదననే తప్ప పాలకులు స్పందించి కనీస వేతనం పెంచాలన్న స్పృహ లేకపోవడం సరైనది కాదన్నారు. లక్షల కోట్లు వెచ్చించి ఇతర రంగాలు ఇతర కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పల్లెలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేదానికి ప్రజల ప్రాణాలను కాపాడే దానికి తమ ప్రాణాలను అడ్డంపెట్టి పనిచేస్తున్న సఫాయి కార్మికులకు చివరకు మిలిగిందన్నారు. కన్నీళ్లు తప్ప మరేమీ లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి సఫాయి కార్మికులకు కనీస వేతనం 26,000 పెంచి ఆదుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. మహేష్ ఆంజనేయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ జీవోను వెంటనే విడుదల చేయాలి



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శు లను రెగ్యులర్‌చేసే జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిసిసిబి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు డిసిసిబి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ హాజరై వారి సమ్మెకు మద్దతు తెలుపుతూ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఛత్రు నాయక్ , నాయకులు భరత్ కుమార్, హరి నారాయణ గౌడ్, అంతటి మల్లేష్, అంబ నారాయణ తదితరలు పాల్గొన్నారు.



తెలకపల్లి : గ్రామాల అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న జే పి ఎస్,ఓ పి ఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి క్రమబద్ధీకరించాలని కోరుతూ టీ పి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె మంగళవారం ఐదోవరోజు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్ ఓ పి ఎస్ సంబంధం లేకుండా "వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యులరైజేషన్ " లో భాగంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేసి జీవో విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ , సరిత, లక్ష్మి, అనిత, కృష్ణవేణి,హేమలత, ఫర్జానాబేగం, అమరేందర్, కాసిం, చరణ్ ,సందీప్, పరుశురాం, యశ్వంత్, తిరుపతయ్య మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

13న ఇంటర్మీడియట్ అర్థశాస్త్రం పరీక్ష

నవతెలంగాణ కందనూలు

డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ గారి ఆదేశానుసారము నేడు అనగా 02-05- 2023 తేదీ మంగళవారం రద్దు చేశారు. ఇంటర్మీడియట్ అర్థశాస్త్రం 318 కోడుగల తెలుగు మీడియం పరీక్షను తిరిగి ఈనెల 13వ తేదీ రెండవ శనివారం రోజు ఉదయం నిర్వహించబడుతుందని నాగర్ కర్నూలు జిల్లా డిఈఓ డాక్టర్. యం గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పరీక్ష రాసేటువంటి విద్యార్థులు ఇంతకుముందు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలలోనే పరీక్ష రాయాల్సి ఉంటుందని ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత వారి ఏఐ కోఆర్డినేటర్లను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

నవతెలంగాణ - కొల్లాపూర్

రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ అన్నారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ఎస్ అశోక్ వహించడం జరిగింది. సిపిఎం పార్టీ జెండాను శాఖ కార్యదర్శి బాల పీర్ ఎగరవేశారు. సిఐటియు జెండాను హమాలీ సీనియర్ నాయకులు పల్లె చెన్నయ్య ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, సిపిఎం పార్టీ నాయకులు క్రాంతి కుమార్, కాశీం, ఎస్ సేవ్య నాయక్, భాష నాయక్, నాయకులు హత్తి రామ్, చంద్రు నాయక్, నవీన్, రాముడు, బాలమ్మ, రాములమ్మ, లచ్చమ్మ, భాష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులుపై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూర్ : మహిళల ఆరోగ్యం పై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళలు ఆరోగ్యంగా ఉండాలని,మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వారికి ప్రత్యేకంగా పలు వ్యాధులుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం పాత ఎం డి ఓ కార్యాలయం నందుజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమం పై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళ అధికారులు ఉన్నచోట ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ఏర్పాటు చేస్తునట్లు, జిల్లా లో మూడు . క్యాతుర్, మల్దకల్, మానవపాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళా వైద్య అధికారులు ఉనందున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.మహిళల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేకంగా ఆరోగ్య మహిళ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇందులో ప్రత్యేకంగా ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీని ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్,డయాగ్నోస్టిక్ , సూక్ష్మపోషక లోపాలు , మూత్ర నాళిక ఇన్ఫెక్షన్స్ , పీసీవోడీ ,ఎస్‌టిఐ , స్త్రీల శరీర బరువు నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ప్రతి వారం కొంత మంది మహిళలు వచ్చేటట్లు ఆశ, ఏ ఎన్ ఎం లు సమీకరించాలని, రిజిస్టర్ ఏర్పాటు చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. మండలాలో ఎస్ ఎచ్ జి గ్రూపుల మహిళలకు అవగాహన కలిపించాలన్నారు. ప్రతి బుధవారం శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరిగే సమావేశాలలో మహిళా ఆరోగ్య సమస్యల పై వివరించాలన్నారు. అన్ని శాఖల సమన్వయము తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలనీ కోరారు.సమావేశం లో డాక్టర్ సిద్దప్ప,శిశు సంక్షేమ అధికారి ముసాయిదా బేగం, డాక్టర్లు స్రవంతి, స్వరూప, రిజ్వాన, ప్రసూనా రాణి , ఆశలు, ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

తాటికుంట మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

మల్దకల్ :మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాటికుంట మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గత రెండు రోజుల క్రితం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత ఇంటికి చేరుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మల్దకల్ మండల కేంద్రము లో మధుసూదన్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రాజారెడ్డి,జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న,సర్పంచ్ యాకోబ్ , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు తూము కృష్ణారెడ్డి ,అజయ్ , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తో కలిసి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ కమిటీ సమావేశం కలెక్టర్ కోయ శ్రీ హర్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో జాప్యం లేకుండా చూడాలని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు కన్యాకుమారి, జాన్ సుధాకర్, హరినాథ్ రెడ్డి, యాదగిరి, లియాఖత్ అలీ, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రామచందర్ నాయక్, ప్రమీల, మున్సిపల్ కమిషనర్ సునీత, సభ్యులు కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరుకున్న పంచాయత్ కార్యదర్శుల సమ్మె

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారానికి ఐదవ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

ఊట్కూర్ : కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో కాళ్ళప్ప అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని మురికి కాల్వలను పరిశీలించి గ్రామంలో కమ్యూనిటీని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికులు ఉచిత హెల్త్ చెకప్ చేసుకోవాలి

నవతెలంగాణ ఊట్కూర్

భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికులు కార్మిక శాఖ ద్వారా నిర్వహించే ఉచిత హెల్త్ చెకప్ చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్మించారు. వైద్య శిబిరాన్ని స్థానిక స్థానిక సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ జిల్లా అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఈ అవకాశానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు , కార్మిక శాఖ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి కలెక్టర్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రానికి సమీపాన నిర్మిస్తున్న 319 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం అప్పంపల్లి గ్రామ శివారు దగ్గర నిర్మిస్తున్న ఆసుపత్రి గ్రౌండ్ లెవెల్ పనులను పూర్తి అయిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. పనులలో వేగం పెంచాలని అన్నారు. ప్రభుత్వ కట్టడాల కోసం ఇసుక కొరత లేదని పనులలో నాణ్యత లోపం లేకుండా కూలీలను పెంచి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

నిజాయితీ చాటుకున్న బట్టల షాప్ ఓనర్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కర్ణాటక రాష్ట్రం గురుమిట్కల్ తాలూకా దేవరపల్లి గ్రామానికి చెందిన మేలిగిరి బస్సప్ప అనే వ్యక్తి తన కూతురు పెళ్లి కోసం రెండు తులాల బంగారు గొలుసు నారాయణపేట జిల్లా కేంద్రంలో కొన్న తర్వాత బట్టలు కొనడానికి ఏ ఏ బ్రదర్స్ టెక్స్టైల్స్ షాపులో బట్టలు కొనిన అనంతరం బంగారు గల కవర్ను అక్కడే మరిచి వెళ్లిపోయాడు. అది గమనించిన షాపు ఓనర్ షకీల్ బంగారు గల కవర్ గమనించి కానిస్టేబుల్ రాజును సంప్రదించి పేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్ కు అప్పగించారు. ఎస్ఐ సురేష్ బంగారు గొలుసు ఎవరిది అని వివరాలు సేకరించిన అనంతరం గొలుసు పోయిన వ్యక్తి వివరాలు సేకరించి ఆయనకు తిరిగి బంగారు గొలుసును పోలీస్స్టేషన్లో అప్పగించారు. బట్టల షాప్ ఓనర్ షకీల్ ను ఎస్సై సురేష్ అభినందించి ఆయనకు శాలువతో సన్మానించారు. తన గొలుసు తనకు ఇచ్చిన ఎస్ఐ సురేష్ ,పోలీస్ రాజుకు మరియు బట్టల షాప్ ఓనర్ షకీల్ కు మేలిగిరి బసప్ప కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర సంరక్షణ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభం

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ప్రాంగణంలో నాగర్ కర్నూల్ డివిజన్ పరిధిలోని ఏ.ఎన్. ఎమ్ లు మరియు ఆశా కార్యకర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు డివిజన్ పరిధిలోని ఏ.ఎన్. ఎమ్ లు, ఆశాలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్క్రమంలో జిల్లా ఉప వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్ గారు, డి.పి.ఎచ్.ఎన్. ప్రమీల, డిపిఓ. రెనయ్య వైద్య అధికారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్మల శ్రీకాంత్ , జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్ , లింగం తిరుపతి , గ్రామ సర్పంచ్ జయమ్మ పర్వతాలు , ఎంపిటిసి గుత్తి వెంకటయ్య, మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు బాలకృష్ణ , రాఘవేందర్ , సుధీర్ ,వెంకటేష్ , మదార్, చంద్ర శేఖర్ , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిది చెక్కు అందజేత

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన కొంగళ్ల కమరావతి పేరిట మంజూరైన రూ. 26 వేల సహాయ నిధి చెక్కును మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ పర్వతాలు, ఎంపీటీసి గుత్తి వెంకటయ్య , మాజీ సర్పంచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వీవో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలి

తెలకపల్లి : వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం మండల కేంద్రంలో 16 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీవో ఏలు మాట్లాడుతూ వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఏల మండల అధ్యక్ష కార్యదర్శులు నాగలక్ష్మి ,సుధ, మల్లేష్, కాజాజి, వివో ఏలు జగదీష్, ఉమా, అరుంధతి, నీలమ్మ, ఫర్హాద్ బేగం గిరిజ సైదమ్మ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక డిజిపిని కలిసిన ఎంపీపీ

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

కర్ణాటక డిజిపి ఐపీఎస్ డాక్టర్ రవీందర్ నాథ్ ను మంగళవారం నాగర్ కర్నూల్ లోని ఆయన స్వగృహంలో మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కలిశారు. అనంతరం కర్ణాటక డిజిపి డాక్టర్ రవీందర్ నాథ్ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛా ఇచ్చి యోగక్షేమల ను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక డిజిపి డాక్టర్ రవీందర్ నాథ్ స్వగ్రామం పెద్ద కొత్తపల్లి మండలం జొన్నల బొగుడ కావడం, ఆయన మాజీ మంత్రి మహేందర్ నాథ్ కుమారుడు కావడం విశేషం. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో పాటు గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య తదితరులు ఉన్నారు.

కల్వకుంట్ల కుటుంబ పాలనను పారద్రోలడం బిఎస్పీకే సాధ్యం

బిజినేపల్లి : కల్వకుంట్ల కుటుంబ పాలనను పారద్రోలడం బిఎస్పీకే సాధ్యమని బిఎస్పీ మండల అధ్యక్షులు పి.రాంచందర్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, మండల నాయకులు కళ్యాణ్, శ్రీను, మల్లేష్, భాస్కర్, శ్రీశైలం, మహేష్, కృష్ణ, శ్రీహరి వట్టెం హరిహరన్, కురుమూర్తి, శ్రీనులు పాల్గొన్నారు.

ఆటలు -పాటలతో మానసిక ఎదుకుదలకు ఉపయోగకరం

తాడూర్ : ఆటలు పాటలు విద్యార్థుల మానసిక ఎదుకుదలకు ఎంతో ఉపయోగకరం ఐతోల్ సర్పంచ్ సింగిరెడ్డి ఇందుమతి నరసింహారెడ్డి అన్నారు మంగళవారం తాడూరు మండల పరిధిలోని అయితోలు గ్రామంలో వేసవి శిబిరాల ఏర్పాటు ఈ సందర్భంగా ఐతోల్ సర్పంచ్ సింగిరెడ్డి ఇందుమతి నరసింహారెడ్డి మాట్లాడుతూ తాడూర్ మండలం ఐతోల్ గ్రామంలో "మన గుడి- మన బడి అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. గ్రామ ఆలయ ప్రాంగణంలో వేసవి ప్రత్యేక శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్కేడి హుస్సేన్ జీ ఎస్ పి సి కార్యదర్శి దుర్గం ప్రసాద్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తగిలి కృష్ణయ్య

పెద్దకొత్తపల్లి : మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తగిలి కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్స్ లో మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ జెట్టి వెంకటేష్ అధ్యక్షతన మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తగిలి కృష్ణయ్యను, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా బేగరీ మల్లేష్, తాలూకా ఉపాధ్యక్షులుగా ఏలుకంటి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల మల్లేష్, సూర్య వెంకటేష్, కురుమయ్య , శేఖర్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

బిజినేపల్లి : మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంగనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు శిబిరాన్ని మండల పరిషత్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంగనూరు గ్రామ సర్పంచ్ కొత్తకోట రంగమ్మ, మండల ప్రాదేశిక సభ్యులు వేముల తిరుపతయ్య, బొట్కు చంద్రలేఖ, వైద్యాధికారులు డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ సి. తేజస్విని, డాక్టర్ పోల మనీషా, ఆరోగ్య విస్తీర్ణ అధికారిపోల శ్రీదర్, పర్యవేక్షకులు కిష్టమ్మ, గ్రామ ఉప సర్పంచ్ రామకృష్ణ,నరేష్, నాయకులు బుధూరు జగదీశ్వర్ రెడ్డి, కొత్తకోట నాగిరెడ్డి, జాలం నాగయ్య, ఆరోగ్య కార్యకర్తలు పి. పద్మ జ్యోతి, టి.యాదగిరి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

నవతెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ మహబూబ్ నగర్ బ్రాంచిలో వివిధ పోటీ పరీక్షలకు(ఫౌండేషన్ కోర్సు స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే ఉద్యోగాల ప్రకటనలకు స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తరగతులను నాగర్ కర్నూల్ జిల్లాలో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ అభ్యర్థుల ఎంపిక కొరకు 5 నెలల కాల పరిమితిలో అత్యున్నత స్థాయి నిపుణులైన అధ్యాపకులచే బోధన చేస్తూ,ఈ శిక్షణా కాలంలో తరగతుల నిర్వహణతో పాటు భోజనం, హాస్టల్ వసతి మరియు రూ?2500/- విలువైన స్టడీ మెటీరియల్ మరియు పర్సనల్ అలవెన్స్ ఇవ్వబడుతాయని ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలి

నవ తెలంగాణ ఊట్కూర్

గ్రామంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు తీసుకోవాలని ఓబ్లాపూర్ గ్రామ సర్పంచ్ శంకరమ్మ అన్నారు. గ్రామంలోకంటి వెలుగు శిబిరం సాగుతుందని కంటికి ఇబ్బందులు ఉన్న వారు కంటి వెలుగు శిబిరంలో వచ్చి కంటి పరీక్షలు చేసుకోవాలని అలాగే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని ఆమె గ్రామస్తులకు కోరారు వైద్య శిబిరంలో కంటి వెలుగు వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.